

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 06 నవంబర్ 2025 పేజీలు 8



# శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం పూట కార్తీక పౌర్ణమి స్నానం ఆచరించి శివయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు దేవాలయాల్లో 365ఒత్తులను వెలిగించి భక్తిని చాటుకున్నారు.నల్గొండ పానగల లోగల ఛాయా సోమేశ్వరాలయం, పచ్చలసోమేశ్వరాలయంలో భక్తులు తెల్లవారి నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని ఛాయా సోమేశ్వర ఆలయం ఎదురుగా ఉన్న కోనేరులో దీపాలు వెలిగించారు. భక్తులు శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు కూడా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. అదేవిధంగా నార్కట్ పల్లి మండలం చెరువు గట్టు గ్రామంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా దామరచర్ల మండలం వాడపల్లి త్రివేణి సంగం వద్ద వెలసిన అగస్తేశ్వర స్వామి దేవాలయంలో కూడా భక్తులు పోటెత్తారు. మేళ్లచెరువు మండలం కృష్ణ నది పరివాహక ప్రాంతంలో వెలసిన శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలోని మనిమద్ది గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లలమర్రి చారిత్రాత్మక కట్టడం.12వ శతాబ్దంలో కాకతీయులు నిర్మాణం చేపట్టిన శివాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పిల్లలమర్రి శివాలయం హైదరాబాద్-విజయవాడ రహదారికి దగ్గరలో ఉండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. స్వామివారి క్షేత్రంలో ఆలయ మాడవీధులు పూర్తిగా కార్తీక పూజలు నిర్వహించే భక్తులతో పెద్ద ఎత్తున సందడిగా మారాయి. వ్రత మండపంలో భక్తులు సత్యనారాయణ స్వామికి పూజలు నిర్వహించారు అనంతరం దీపారాధన మండపంలో భక్తులు కార్తిక దీపాలు వెలిగించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమి పండగ నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతులకు పూజలు నిర్వహించారు.

## పవిత్ర ఆలయాల పరిరక్షణ రాజకీయ ఉద్యమం కాదు

## ప్రజల విశ్వాసాన్ని రక్షించుకునే ధర్మ యుద్ధం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట బిజెపి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి సింహద్వారం వరకు 11 జ్యోతులతో బుధవారం పాదయాత్ర నిర్వహించి అవినీతి పాలననుండి నువ్వే కాపాడుకోవాలి స్వామి అని స్వామివారిని వేడుకోవడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పిఎంవికేవై తెలంగాణ స్టేట్ కన్వీనర్, మాజీ పార్లమెంట్ సభ్యులుడా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ "శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి పవిత్ర యాదాద్రి ఆలయంలో ఇటీవల బయటపడుతున్న అవినీతి, అక్రమ వ్యవహారాలు భక్తుల హృదయాలను కలచివేస్తున్నాయి. దేవాలయ సంప్రదాయాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియలను అంగీకరించలేము. ఈ అవకతవకలు వెంటనే నిలిపివేయాలని, ఆలయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసంమాత్రం ఉపయోగించవద్దని ప్రభుత్వం, ఎండోమెంట్స్ శాఖకు కఠినంగా హెచ్చరిస్తున్నాము." ఇక్కడ పరిపాలన గాలికి వదిలేసి ఈఓ, డిఈవో, ఏఈవో స్థాయి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్వామి వారిని విదేశాలకు తీసుకెళ్లి ప్రైవేటు కార్యక్రమాలను నిర్వహించడం ప్రచారం పేరుతో నెలలు నెలలుగా విదేశాలలో ఉండటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా అర్చకులు అలా విదేశాలకు వెళ్లడం ఏంటి



..? గతంలో దేవాలయ ఉద్యోగస్తులు మీద ఎన్నో అవినీతి ఆరో పణలు వచ్చినా కూడా ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది. మొన్నటికి మొన్న ఓఅధికారిలంచంతో పట్టుబడటం ఈ యొక్క దేవస్థాన అధికారుల అవినీతికి నిదర్శనం మరి రాష్ట్రంలో ఐఏఎస్ లేరా ఎందుకు పూర్తిస్థాయి ఈఓ ను ఇక్కడ నియమించలేకపోతున్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో విళ్ళ అవినీతికిహద్దే లేకుండాపోయింది."దేవాలయాల పవిత్రతను కాపాడటం ప్రభుత్వానికి బాధ్యత.భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను తక్షణమే నిలిపివేయాలి.యాదాద్రి ఆలయ పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగుతుంది."

(మిగతా వార్త 2వ పేజీలో)

## నేడు నిర్వహించే గ్రీవెన్స్ ఉద్యోగవాణి యధాతథం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించే గ్రీవెన్స్ ఉద్యోగవాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు ప్రజలు ఉద్యోగులు వారి యొక్క సమస్యలపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు కావున జిల్లాలోని ప్రజలు నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చుని కలెక్టర్ పేర్కొన్నారు.



## యాదగిరిగుట్టలో కార్తిక పౌర్ణమి వేడుకలు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం నుంచి ఆధ్యాత్మిక కోలాహలం ఏర్పడింది. వేకువజామునే హరి, హర ఆలయాలలో కార్తిక వేడుకలు మొదలయ్యాయి. దైవ దర్శనాలు, ఆర్జిత పూజలు, మొక్కుల సమర్పణ, దీప నైవేద్యాలతో పాటు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాల నిర్వహణతో క్షేత్ర పరిసరాలు పున్నమి వైభవాన్ని నింపుకున్నాయి. ఉదయం 11 గంటల వరకు 1200 వ్రతాలు కొనసాగాయి. దీంతో కొండకింద ఆధ్యాత్మిక వాడ కోలాహలంగా మారింది.

# అయ్యప్ప స్వామికి అభిషేకాలు

పెన్ పహాడ్, మేజర్ న్యూస్

కార్తిక పౌర్ణమి సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకాలు అయ్యప్ప దేవాలయంలో మాల ధారణ స్వాములు బుధవారం నిర్వహించినారు. పూజల్లో గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కర్త డాక్టర్ రామినేని వీరయ్య దేవాలయ కమిటీ చైర్మన్ బచ్చు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మేకల శోభన్ బాబు, దేవాలయ కమిటీ డైరెక్టర్స్ , బట్టిపల్లి శ్రీహరి, మేకల వెంకటేశ్వర్లు , సలిగంటి నాగయ్య, బట్టి పల్లి నాగయ్య ,మడిపడగ యాదగిరి, గురుస్వామి పిట్టల రాజలింగం, సలిగంటి నాగయ్య, పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సీనియర్ విలేకరి చెరుకుపల్లి నాగేశ్వరరావు, సంధ్యల బక్కయ్య, బచ్చు సైదులు, గుంజ నరసింహారావు, భాస్కర్ గురు స్వామి, కన్నె స్వామి మహేష్ గౌడ్, గాజు గాని సైదులు( వాసు) మాలధారణ స్వాములు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ పట్టాభి రామాలయంలో ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణం

నార్కట్ పల్లి మేజర్ న్యూస్ :



కార్తీక మాసం పౌర్ణమి బుధవారంరోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా అనంత స్వర్ణగిరి పట్టాభి సీతారామస్వామి కళ్యాణంఘనంగా ఆలయ వ్యవస్థాక చైర్మన్ ఉంద్ర లింగారెడ్డి ధర్మపత్ని భాగ్యమ్మ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి మణికంఠ చార్యులు అర్చకులు శివ నంద్ పౌరోహితులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్యామి వారి ఎదురుకోలు, మధుపర్కం,జిలుకర బెల్లం,కళ్యాణం తంతు, తలంబ్రాలు, వడిబియ్యం,పోయటం పట్టువస్త్రాలు సమర్పించారు, ఈ కార్యక్రమంలోయాట వెంకన్న సైదులు లింగయ్య నెమ్మాని భజన బృందం చిన్న తుమ్మలగూడెం మాంద్ర కక్కిరేణి గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శంభు లింగేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:



నార్కట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామంలో బుధవారం నాడు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం పూజారి అనంత చార్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన పూజారికి సైదాచార్యులు, రత్నమాల , ఎల్ఐసి ఏజెంట్ రంగ లక్ష్మీనారాయణ , శైలజ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఝాన్సీ కుటుంబాన్ని పరామర్శించిన సత్తయ్య

నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:



నార్కట్ పల్లి పట్టణానికి చెందిన ఎద్దుల పూరి వెంకటరావు గారి సతీమణి ఝాన్సీ గారు అకాల మరణం చెందినారు.బుధవారం నా వారికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం నార్కెట్ పల్లి మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోతెలుసూరి నరసింహ, మేడబోయిన రాంబాబు,జక్కల వెంకన్న,జాల శ్రీను,మట్టపల్లి మేఘనాదం,ముక్కెర మహేష్,ఏషబోయిన పవన్,ప్రజ్ఞాపురం కృష్ణ,సర్వర్ బాయ్,సయ్యద్ బాయ్,లింగాల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్తీక పౌర్ణమి వేడుకల ఛాయా చిత్రాలు



## కోదాడలో కార్తీక శోభ

కోదాడ, మేజర్ న్యూస్:



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం కొదాడ కు కార్తీక శోభ సంతరించుకుంది. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, రఘునాథ స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాక దృష్ట్యా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## పవిత్ర ఆలయాల పరిరక్షణ రాజకీయ ఉద్యమం కాదు..

(మొదటి పేజీ తరువాయి)



ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ,మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి లు కాదురా అచ్చయ్య ,చందా మహేందర్ ,యాదిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శిలు కమిటీ కారి కృష్ణ, కొక్కొండ లక్ష్మీనారాయణ ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కిర్ రాజేందర్ రెడ్డి ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ , మండల అధ్యక్షులు మహేశ్వరి సత్యం ,జిల్లా కౌన్సిల్ మెంబర్లు చంద్రమౌళి ,మహేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ,పట్టణ కార్యదర్శి పలుగుల సురేష్ , దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ,సీనియర్ నాయకులు బోనగిరి శ్యాంసుందర్ ,తాళ్ల భాస్కర్ రెడ్డి ,రంగసత్యం ,మల్లేష్ గౌడ్ ,లంకలపల్లి శ్రీను ,కర్రె లక్ష్మయ్య , బెలిదే అశోక్,బండి మహేష్ ,బోడో బుచ్చిబాబు ,దొమ్మట నరేష్ ,సుధా గాని శివ ,విజయ్ ,వంశీ ,శ్రీశైలం ,నారాయణ , రమేష్ , లక్ష్మయ్య,బూడిద నవీన్ భరత్ అజయ్ , దేవా రాజిరెడ్డి దేవర స్వామి ,కర్రే శ్యామ్ ,కొన్నె ప్రశాంత్, మహేష్, నరేష్. మండల , పట్టణ నాయకులు ఈ డిమాండ్‌తో బీజేపీ శ్రేణులు భక్తులతో కలిసి భజన కార్యక్రమం, పాదయాత్ర నిర్వహించారు. భక్తి, ధర్మం కోసం జరిగే ఈ పోరాటంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్



హుజూర్ నగర్ పట్టణం లోనియాదవబజారుకు చెందిన రాసమల్ల కృష్ణ స్థానిక వాటర్ ప్లాంట్ లో ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు రోజు మాదిరిగానే బుధవారం ఉదయం ప్లాంటుకు ఎళ్ళాడు వాటర్ సరఫరా చేస్తుండగాప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో రాస మల్ల కృష్ణ40సంవత్సరాలు అక్కడిక క్కడే మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు భార్య రాస మల్ల సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**

అకాల వర్షాలకు ధాన్యం తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ రైతులకు సూచించారు.బుధవారం మండలంలోని బీరెల్లి గూడెం గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17% ఉండే విధంగా తాలు, మట్టి, పెళ్లలు లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్ “ ఏ “ 2389 రూపాయలు, సాధారణ 2369 రూపాయలు,సన్న వరి ధాన్యానికి 500 రూపాలు బోనస్ అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్ట్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,ఐకెపి ఏపిఎం గోసుల భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ రెడ్డి,సీసీ



కోరే యాదయ్య, సిఆర్పి దీపిక,సంఘ బంధం అధ్యక్షురాలు దాసరి ఊర్మిళ,కన్నెబోయిన సునీత,ట్యాబ్ ఆపరేటర్ ఎంపల్ల సత్యనారాయణ,రైతులు ఎంపల్ల నరసింహ, దోటి వెంకటేశ్వర్లు, ఎంపల్ల మల్లేష్,పాల్గొన్నారు.

## పంచరామ క్షేత్రాలకు నల్గొండ డిపో నుంచి ప్రత్యేక బస్సులు

**మునుగోడు,మేజర్ న్యూస్:**



కార్తీక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రాలకు వెళ్ళే భక్తులకు నల్గొండ టిఎస్ ఆర్టిసి దైవ దర్శన భాగ్యం కల్పించిందనీ మునుగోడు ఆర్టిసి కంట్రోలర్ మక్కెన గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచారామాల క్షేత్రాలైన అమరారామం (అమరావతి), అమరలింగేశ్వరస్వామి సోమారామం (భీమవరం) శ్రీ సోమేశ్వర స్వామి, క్షీరారామం (పాలకొల్లు) క్షీరలింగేశ్వరస్వామి ,ద్రాక్షారామం (ద్రాక్షరామం) భీమేశ్వర స్వామి, కుమారరామం (సామర్లకోట) కుమారరామభీమేశ్వర స్వామి పుణ్య క్షేత్రాలకు నల్గొండ డిపో నుంచి ప్రత్యేక బస్ లను ఏర్పాటు చేసిందన్నారు.మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు : 9160360707, 9959844918, 9866898332, 9959226305 ఫోన్ నెంబర్ లలో సంప్రదించగలరు కోరారు.

## గాంధీ సాగర్ చెరువును పునరుద్ధరించి శాశ్వతంగా రక్షణ చర్యలు చేపట్టాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని సోలిపురం గాంధీ సాగర్ చెరువు పూర్తిగా నిండి అలుగు కింది భాగంలో బుంగలు పడి నీరు వృథాగా పోతుందని, బుదవారం చెరువు నీటిమట్టం పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన పలువురు స్వాములు కొండ మల్లేష్ యాదవ్, దండు స్వామినాథ్, దోటి రవి, దోటి సాయి లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులో రంధ్రాలు ఏర్పడి మట్టి బయటకు వస్తుంది అని వాపోయారు.ఇది భవిష్యత్తులో చెరువు ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుకు బుంగలపై ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెరువు కట్టపై ఉన్న పాత సర్కార్ తుమ్మలు కూడా తొలగించాల్సిన అవసరం ఉందని, లేకపోతే రాబోయే వేసవికాలంలో నీటి నిల్వలు తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. గ్రామ ప్రజల జీవనాధారమైన ఈ చెరువును పునరుద్ధరించి శాశ్వతంగా రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## శివనామ స్మరణతో మారి మ్రోగిన దేవాలయాలు

**చింతపల్లి, మేజర్ న్యూస్:**



కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలలో తెల్లవారుజామున 4 నుంచే భక్తులు శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. చింతపల్లి మండల వ్యాప్తంగా చింతపల్లి సాయి సన్నిధి, చింతపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం, వెంకటం పేట శివాలయం, కురుమేడు శివాలయం, కురుమ పెల్లి శివాలయం, పోలేపల్లి రాంనగర్ శివాలయం, గోడకొండ్ల శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం, మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రామ లింగేశ్వర స్వామి దేవాలయం.అదేవిధంగా శ్రీ కలియుగ హరిహర క్షేత్రం వింజమూరు, పేకే. మల్లేపల్లి కొండపైన ఉన్న శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కోటి వత్తుల పూజా కార్యక్రమం చేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు,భక్తులు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, ఆంజనేయ స్వాములు మహిళా భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. సాయంత్రం కోటి వత్తులతో కోటి దీపోత్సవం నిర్వహించారు.ట్రస్ట్ సభ్యులు , పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మునుగోడు మండల వ్యాప్తంగా బుదవారం కార్తీక పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే దేవాలయాలు భక్తులతో నిండిపోయాయి.ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు కార్తీక దీపాలను వెలిగించి హరినామ స్మరణలో పాల్గొన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీశ్రీశ్రీ శివరామ క్షేత్ర ఆలయం భక్తులతో కిటకిటలాడింది.మునుగోడు ప్రధాన శివాలయం అర్చకుడు కొండోజు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ ,శ్రవణ్ కుమారు లు ఆలయానికి వచ్చిన భక్తులకు అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించారు.గుడి ప్రాంగణంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక్ దీపాలు వెలిగించారు. భక్తులు హరినామ స్మరణతో శివాలయం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలనీ సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు దండు యాదయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు రైతు జీవితాలను అల్లకల్లోలం చేశాయని ఆవేదనవ్యక్తం చేశారు. మండ లంలోని అనేక గ్రామాల్లో వరి, పత్తి పంటలు పూర్తిగా నష్టపోయి, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.వర్షాల కారణంగా అక్కడక్కడ వరి పంటలు నెలకొరిగా యన్నారు. చేతికి వచ్చిన పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో వేలాది ఎకరాల్లో పంటలు వేసిన రైతన్నలు దిక్కు తోచని స్థితిలో పడ్డారన్నారు.తు కష్టమే దేశానికి మూలాధారం అన్నారు. కానీ ప్రతి సంవత్సరం ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదన్నారు ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి నష్టపోయిన ప్రతి రైతుకు సరైన పరిహారం చెల్లించాలనీ ఇది కేవలం సహాయం కాదు ఇది రైతు హక్కు అని స్పష్టం చేశారు.

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**నడిగూడెం, మేజర్ న్యూస్:**



కార్తీక మాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నడిగూడెం మండలంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నడిగూడెంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీ నీలకంఠేశ్వర స్వామికి పూజలు చేసేందుకు వేకువ జాము నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, ఆలయానికి తరలివచ్చారు.వేకువ జాము నుండి రాత్రి వరకు భక్తుల శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. మహిళలు ప్రత్యేకంగా 365 వత్తులతో దీపారాధన చేసి, స్వామివారికి తమ భక్తిని చాటుకున్నారు.?శివ కేశవులకు అత్యంత పవిత్రమైన ఈ రోజున భక్తులు నిష్టతో ఉపవాసాలు ఉండి,భజన కార్యక్రమాలలో పాల్గొంటారు. మొత్తంగా, నడిగూడెం ప్రాంతంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో కన్నుల పండువగా జరిగాయి.

## రాష్ట్రస్థాయి అండర్ 17 పోటీల్లో త్రిపురారం ఆల్ఫా స్కూల్ విద్యార్థి

**త్రిపురారం, మేజర్ న్యూస్:**




69వ స్ జిఫ్ఐ ఇంటర్ డిస్టిక్ తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో త్రిపురారం ఆల్ఫా స్కూల్ విద్యార్థి ఎండి సమీర్ ఖాన్ మెరిశాడు.అండర్%–%17 విభాగంలో అద్భుత ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించిన సమీర్,అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి గేమ్స్‌కు అర్హత పొందాడు.విజేతను ప్రిన్సిపాల్ ఎండి సలీం, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు ఖయ్యూం,సోహెల్,మరియు కోచ్ యూనుస్ కమల్ హృదయపూర్వకంగా అభినందించారు.రాష్ట్ర నలుమూలల నుండి పాల్గొన్న యువ క్రీడాకారులలో నల్లగొండ తైక్వాండో లో కీర్తి పతాకాన్ని ఎగురవేసిన సమీర్ ఖాన్ అందరిలో అట్రాక్షన్ అయ్యాడు.అనంతరం విజేత మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశీర్వాదం, కోచ్ యూనుస్ కమల్,సహాయ కోచ్ నసీరుద్దీన్,ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లనే సాధ్యమైందని తెలిపారు.మెడల్ పునస్కారం (ఎస్ జి ఎఫ్ ఐ) డిస్టిక్ సెకరెటరీ అధికారి విమల చేతుల మీదుగా అందుకున్నాడు.స్కూల్ ప్రిన్సిపాల్ సలీం,తల్లిదండ్రులు అభినందించారు.

# ముగిసిన శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

## ఆటపాటలతో బ్రహ్మోత్సవాల ముగింపు

**వలిగొండ, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నుండి ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధన, మూర్తికుంభ ఆరాధన, చతుస్థానార్చన, నిత్యహోమాలు, ద్వారా తోరణ బలి, శ్రీ గరుడ వాహనం మాడవీధులలో కళాకారుల నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు చేసి అంగరంగ వైభవంగా చక్రతీర్థము చక్రస్నానం నివేదన, తీర్థప్రసాద గోష్టి నిర్వహించడమైనదని, శ్రీకార కూచిపూడి ఆర్ట్ అకాడమీ,శారదా కూచిపూడి ఆర్ట్ అకాడమి హైదరాబాద్ .నాసియ కూచిపూడి ఆర్ట్ అకాడమి నల్లగొండ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన, హుజూర్ నగర్ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వారిచే జానపద నృత్యాలు, భక్తి గీతాలు, మోహిని భస్మాసుర నాటక ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. పూజాకార్యక్రమాలలో యాదాద్రి భువనగిరి ఆర్డివో కృష్ణారెడ్డి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్



బాబుధర్మకర్తలు అగ్రూర్ వెంకటేష్, గుండు జగన్ మోహన్ రెడ్డి, ఈతాప రాములు, కరుణాకర్, కొమిరె బాలేశ్వర్,కందుల శ్రీను, గ్రామ పెద్దలు, అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామలింగేశ్వర హనుమాన్ గుడిలో అన్నదానం

**మునగాల,మేజర్ న్యూస్ :**



కార్తీక పౌర్ణమిసందర్భంగా మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హను మాన్ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవాలయ కమిటీ చైర్మన్ తూముల వీర స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి నాడు దేవాలయం నందు పెద్ద ఎత్తున పూజలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ అన్నదాన కార్యక్రమంలో 3000 మంది భక్తులు హాజరైనట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాస్, ఎల్ వి. ప్రసాద్, నల్లపాటి నాగరాజు, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, వెంకన్న, కుమారు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కొర్రీలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**రామన్నపేట,మేజర్ న్యూస్:**



రైతులు ఆరుగాలం కష్టపడి పత్తిపంటసాగు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, రైతులకు ఎలాంటి నిబంధనలు కొర్రీలు లేకుండా కొనుగోలుచేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పత్తి సాగుకు పెట్టుబడి పెరిగి కూలీలు దొరకక నిండా మునిగిన రైతులకు తాజాగా ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో రైతులు సతమతమవుతున్నారని తెలిపారు.స్లాట్ విధానంలో పత్తి అమ్మకానికి ముందే స్లాట్ బుక్ చేసుకోవడం, ఓ.టీ.పీ సమస్యలు ఎదురవుతు న్నాయని,ఒక ఎకరంకు 7 ఏడు క్వింటాళ్ల పత్తి దిగుబడిని మాత్రమే కొనుగోలు చేస్తామని, తేమశాతం 8 నుండి 12 శాతం వరకు ఉంటే మాత్రమే దిగుబడి చేసుకుంటామని, పత్తి కేంద్రం వద్ద అధికారులు చెప్పుతుండడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు.తేమ శాతం ఎక్కువగా ఉన్నా కొనుగోలు చేయాలని, పత్తి అమ్మకానికి స్లాట్ విధా నాన్ని రద్దు చేసి రైతు ఇష్టమున్న కాటన్ మిల్లు వద్ద పత్తి అమ్ముకోవడానికి అవ కాశం కల్పించాలని, ప్రస్తుత సంవత్సరం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను వెంటనే ఎత్తివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## స్వామివారి సన్నిధిలో కార్తీక పౌర్ణమి సందడి

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో 'కార్తీక పౌర్ణమి ' సందడి నెలకొంది.పవిత్ర కార్తీక పౌర్ణమి (మాసం) కావడంతో కార్తీక పూజలు జరిపించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సత్యనారాయ ణస్వామి వ్రతాలు, బిల్వార్చన, నిజాభిషేకం, కార్తీక దీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో రావడంతో శివాలయం, వ్రత మండపాలు, కార్తీక దీపా రాధన ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడాయి. వ్రతాలు, కార్తీక దీపారాధనలో పాల్గొనే భక్తులతో సత్యనారాయణస్వామి వ్రత మండప హాళ్లు,దీపారాధన మండపాలు భక్తులతో కిక్కిరిశాయి. శివాలయంలో శివకేశవులకు భక్తులు బిల్వార్చన, నిజాభిషేకం పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వ్రత మండపాల్లో భక్తులు సత్యదేవుడికి వ్రత పూజలు జరిపించుకుని తరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గుంతల మరమ్మతుల పనులను తక్షణమే పూర్తి చేయాలి

**హాలియా, మేజర్ న్యూస్:**



కోదాడ నుండి జడ్చర్ల వరకు వెళ్లే ప్రధాన రహదారి పై హాలియా నుండి ఇబ్రహీంపేట మధ్య ప్రవహిస్తున్న వాగు బ్రిడ్జిపై ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి,ఈ బ్రిడ్జిని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రావులపాటి రవిశంకర్ పరిశీలించడం జరిగినదితక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి బ్రిడ్జిపై ఉన్న గుంతల మరమ్మతుల పనులను పూర్తిచేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు జిల్లా శేఖర్, బహుజన సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపాటి రవిశంకర్,తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు గా పెద్దులు

**చిట్యాల,మేజర్ న్యూస్:**



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చిట్యాల మండల అధ్యక్షుడిగా రుద్రారపు పెద్దులు, ప్రధాన కార్యదర్శి గా ఐతరాజు యాదయ్య లు ఎంపికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్కు పెద్దులు తెలిపారు.చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన రజక వృత్తిదారుల మండల మహాసభ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.మండల కమిటీ నూతన గౌరవ సలహాదారులు గా ఎద్దులపురి క్రిష్ణ,ఆనగంటి ముత్యాలు, గౌరవ అధ్యక్షులు గా దామనూరి కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐతరాజు నర్సింహా, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా గోలి మహేష్ లతో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు అని తెలిపారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

**నడిగూడెం, మేజర్ న్యూస్ :**



నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయమునకు అనుసంధానంగా నిర్మించుచున్న కళ్యాణ మండప నిర్మాణమునకు నడిగూడెం గ్రామానికి కీర్తిశేషులు శంభుని సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమని శంభుని దుర్గాబాయి,కుమారులు వెంకట్ ప్రసాద్,ఎస్ఎన్ మూర్తి 30116 రూపాయల విరాళమును ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బవిరిశెట్టి వెంకటరత్నం, కమిటీ సభ్యులుకెవిఎస్ ఎన్గుప్తా,వందనపు సూర్యప్రకాశరావు,వందనపుమోహన్ రావు, వందనపు చంద్రమోహన్,వందనపు దయాకర్,గజ్జిఅప్పారావు పాల్గొన్నారు.

## గ్రామ చెరువుకు, కట్టమైసమ్మకు పూజ

**వలిగొండ, మేజర్ న్యూస్:**



బునాది కాలువ ద్వారా వచ్చే నీళ్లు కరివేను కుంట చెరువు నిండి, నల్లచెరువు అలుగు పోస్తున్న సందర్భంగా కాంగ్రెస్ టేకు సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం తన సొంత నిధులతో అక్కడినుండి టేకుల సోమవారం గ్రామానికి కాలువ తవ్వించి నీళ్లు చెరువులోకి వచ్చే విధంగా చేయడంతో చెరువు నుండి అలుగు పోయడంతో చేగూరి మల్లేశం రైతులు గ్రామ పెద్దలు, నీటితో నిండి ఉన్న చెరువును చూసి సంతోషించి కట్ట మైసమ్మ కి కొబ్బరికాయ కొట్టిచెరువు గంగమ్మకి హారతిఇచ్చి పూలువేసి పూజ నిర్వహించారు.

## గుట్ట దేవస్థానానికి ట్రాక్టర్లు బహూకరణ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**



కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ జాన్ డీర్ డీలర్లు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికిబుధవారంఒక జాన్ డీర్ 5042డి ట్రాక్టర్, ట్రాక్టర్ ట్రాలీని బహుకరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డీలర్లు రాజేంద్రప్రసాద్, శేఖర్, గోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి రాజేష్ యాదవ్, రాజేశం కంపెనీ సిబ్బంది, డీలర్లు, దేవస్థానం ఈవో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## చెరువుల్లో చేప పిల్లల విడుదల

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం, భీమనపల్లి, రామలింగంపల్లి, రేవణపల్లి గ్రామాలలోని చెరువులలో బుధవారము జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఎనిమిది లక్షల పైచిలుకు చేప పిల్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మత్స్యశాఖ అధికారులు సయ్యద్ సలీం, చరణ్,నరేష్, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుండ్ల భాస్కర్, మత్స్య , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల మహేష్,సహకార సంఘం నాయకులు దర్శన్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**విశ్వంభర, గుండాల:**



మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్‌యాకుబ్ అన్నారు,గుండాల మండలంలోని తుర్కల షాపురం,వంగాల గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 496 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు గోవిందు, కిష్టయ్య ,శ్రీను,నరేష్,శేఖర్ సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని బుధవారము దేవాలయ చైర్మన్,నిర్మాణ కర్త కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. అనంతరము మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రము దేవాలయ ఆవరణంలో మహిళలు సహస్ర దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగిస్తాం

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**




నేరేడుచర్లపట్టణంలోనిఉత్తమ్ పద్మావతి నగర్లో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భాగంగాభూమి,భుక్తి, పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండాలు బట్టి అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో అలుపెరుగని పోరాటాలను ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కొనసాగిస్తామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎర్ర జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించరు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో సమసమాజ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి,భుక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు అన్నారు.ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని, కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్ధపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు కర్ణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పావని, లక్ష్మీ, శ్యామల, రేష్మ, విజయ్, రజాక్, బాబా,నాగేంద్ర, ఆనంద్, సైదులు, సుమలత,పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ లో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:**

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో బుధవారం కార్తీక మాసం కార్తీక పౌర్ణమి పండుగను వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక భక్తులు శివాలయాలలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక అభిషేకాలు,దపూజలు నిర్వహించారు. పవిత్ర కృష్ణా నదిలో కార్తీకదీపాలు వదిలారు. కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భముగా హిల్ కాలనీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు, రామాంజనేయచార్యులు,వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. సుమారు 300 మంది పైగా పుణ్య దంపతులు ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ ఐ ముత్తయ్య దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచి కంటి కిషోర్, నిర్వహణ కార్యదర్శి కృష్ణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



హిల్ కాలనీలోని కాత్యాయని సమేత ఏలేశ్వరం మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి ఆలయ పూజారి పవన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్వాలాతోరణం కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానం

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



నేరేడుచర్ల హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం అయ్యప్ప స్వామి అలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, సంధ్య, కుమారుడు శివచరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, స్వామి చిన్న పల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు మన్నెం దుర్గారావు, దొంతిరెడి ్డవెంకట రమణారెడ్డి,కిషోర్,ఎడవెల్లిసత్యనారాయణరెడ్డి, యారవ సురేష్, గుంజ సురేష్, తిరుపతిరావు, మచ్చ శ్రీనివాస్, సుఖేందర్, సుదీర్, రాముగౌడ్, రవి, హరి, నాగయ్య,భరత్ ఈ కార్యక్రమం లో కొణతం చిన్న వెంకటరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, వీరారెడ్డి, పోనుగోటి శ్రీనివాసరావు, కర్రీ సూర్యనారాయణ రెడ్డి, భరత్ గౌడ్, రాంబాబు, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభం

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డు మెయిన్ సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన మెడ్ ప్లస్ మెడికల్ స్టోర్ ను బుధవారం గుర్రంపోడ్ మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా ప్రారంభించారు.ఈ సందర్భంగా మెడ్ ప్లస్ ప్రోప్రైటర్ బొమ్మరబోయిన సైదులు మాట్లాడుతూ.. తమ వద్ద మెడ్ ప్లస్ కంపెనీ తో పాటు అన్ని రకాల ప్రముఖ బ్రాండ్ల మందులు 20 శాతం డిస్కౌంట్ పై లభిస్తాయనిచ ఎమర్జెన్సీ సర్వీసు కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు గుర్రంపోడ్ మండల పరిసర ప్రాంత ప్రజలు తమ మెడికల్ స్టోర్ ను సందర్శించి తమ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడ్ ప్లస్ సూపర్వైజర్ షేక్ రబ్బాని, ఫార్మసిస్టులు టి సతీష్ కుమార్, పి కళ్యాణి,పురోహితులు కొప్పోజు సతీష్ చారి,నాయకులు దాము మల్లేష్, కొండలు, రాఘవేంద్ర,సయ్యద్,రవి,రమేష్, సుధాకర్,రఘు,తిరుమలా చారి, శంకర్,రాము,ప్రోప్రైటర్ బొమ్మరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఊపిరితిత్తుల వైద్యులచే ఉచిత వైద్య శిబిరం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**

పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, స్టార్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 126వ ఉచిత మెగా వైద్య శిబిరం భువనగిరి పట్టణంలోని పహాడీ నగర్ శ్రీ ఆర్కే హాస్పిటల్ వద్ద నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ పెద్ది శ్రీకాంత్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పి ఎఫ్ టి పరీక్షలు నిర్వహించి ఫర్మనాలజిస్ట్ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ పల్మనాలజిస్ట్ డాక్టర్ పెద్ది శ్రీకాంత్ డాక్టర్ చావా అసలేష, స్టార్ హాస్పిటల్ మార్కెటింగ్ డీజీఎం వినోద్, ఆర్ కె హాస్పిటల్ ఇంచార్జ్ కొండల్ రెడ్డి, స్టార్ మార్కె టింగ్ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## చెరువుగట్టు ఆలయంలో కనీస సౌకర్యాలు కరువు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**

నార్కట్ పల్లి మండల పరిధిలోని చెరువుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులకు కనీస సౌకర్యాలు లేవని, తడి బట్టలతో స్నానం చేసి స్వామివారిని దర్శించుకోవడానికి సరైన ఏర్పాట్లు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని జోగిని క్రాంతి సంచలన ఆరోపణ చేశారు. ఎన్నో ఏళ్లుగా మొరపెట్టుకున్న చెరువు గట్టు కు ఆదాయం గణం, అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు.



## శివనామస్మరణతో మార్మోగిన నాగులపహాడ్ శివాలయం

**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:**



కార్తీక మాసపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నాగులపహాడ్ శివాలయం భక్తి పారవశ్యం వెల్లివిరిసింది.మహా శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి రోజున భక్తులతో కిటకిటలాడింది. శ్రీశ్రీశ్రీ త్రికోటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వేకువ జాము నుంచే భక్తులు మూసీ నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి, ఆలయానికి తరలివచ్చారు.వేకువ జాము నుండి రాత్రి వరకు భక్తుల శివనామస్మరణతో ఆలయం మార్మోగింది కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో వేద మంత్రాల మధ్యన పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళ మహిళలు తమ తు ప్రత్యేక దీపాలు వెలిగించి, కార్తీక పురాణాన్ని పారాయణం చేశారు. శినాగులపహాడ్ శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో తోపులాట జరగకుండా ఎస్సై గోపికృష్ణ బందోబస్తు అందించారు.

## సామూహిక సత్య సాయి వ్రతాలు

**గుండాల, మేజర్ న్యూస్ః**



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వర ఆలయం శిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులు వేకుమ జాము నుండి పూజా కార్యక్రమం నిర్వహించారు అర్చనలు ప్రత్యేక పూజలు తోపాటు షిరిడి సాయిబాబా ఆలయంలో సామూహిక సత్యసాయి వ్రతాలు వేద పండితులు శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సవాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మధ్యాహ్న హారతుల లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు అనంతరం సాయి బాబా ఆలయంలోఅన్నదాన కార్యక్రమంనిర్వహించారు కార్యక్రమంలో గంగాపురం నూనెగూడెం మా సాని పల్లి రామారావు నిర్మాల మోత్కూర్ అంబాల వివిధ గ్రామాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు సాయంత్రం ఆలయంలో దీపాలు ప్రమిదల లో వెలిగించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనిల్ శర్మ జువ్వాజి కృష్ణయ్య నాండ్ సిద్ధారెడ్డి నరసింహారెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవుల సురేందర్ బజ్జు నాగరాజు యాదగిరి బొల్లం రాజు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**నూతనకల్,మేజర్ న్యూస్ః**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాలు బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు వేకువజాముననే మేల్కొని నది స్నానాలు ఆచరించి దేవాలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించడంతో పాటుపుష్పార్చన,కుంకుమార్చన, పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో ఆయా గ్రామాల పెద్దలు,మాలాధారణస్వాములు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

**చిట్యాల, మేజర్ న్యూస్ః**



తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం బుధవారం పెద్ద కాపర్తి పెద్ద చెరువులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బుంగపట్ల తిమ్మయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ సూపరిండెంట్ శ్రీనివాస్ , మెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి చేతుల మీదుగా బొచ్చ, రవ్వ, మెరిగె మూడు రకాలైన 72 వేల చేప పిల్లలను చెరువులో పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మోర సత్తయ్య, భైరబోయిన బిక్షం, దేశ గాని మల్లయ్య ,నూతి వెంకటేశం, నూతి తిరుమలేష్, మోర నడిపి సత్తయ్య, నూతి కిష్టయ్య, దేశ గాని గోపాలస్వామి, నూతి యాదయ్య, నూతి సతీష్, యాట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోస్కో కేసు నమోదు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**

మైనర్ బాలికను వేధింపులకు గురిచేస్తున్న ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఓ వ్యక్తిపై పోస్కో కేసు నమోదైనది. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక గాంధీనగర్ కాలనీకి చెందిన 15 ఏళ్ల బాలికపై ఆర్ మహేందర్ అనే వ్యక్తి లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేందర్ పై పోస్కో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## శివయ్య నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**వలిగొండ, మేజర్ న్యూస్ః**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని సంగెం గ్రామం వద్ద ఉన్న భీమ లింగం శివయ్యను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల భక్తులు శివయ్యను దర్శించుకున్నారు మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు అర్చకులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయాలు శివయ్య నామస్మరణతో మారుమోగాయి

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**కనగల్, మేజర్ న్యూస్ః**



భక్తిశ్రద్ధలతో మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్తీక మాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివుడికి కార్తీక పౌర్ణమి కావడంతో కనగల్ శివాలయం లో వేకువజాము నుంచి పూజలు నిర్వహించారు. భక్తులు పవిత్రస్నానాలు ఆచరించిఆలయానికి తరలివచ్చారు. మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది అన్నిఏర్పాట్లు చేశారు. ఆయా దేవాలయాల్లో ఆంజనేయస్వామి, అయ్యప్ప స్వాములు, నిష్ఠతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

## స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**

స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కార్తీక పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిత్య కళ్యాణం నిర్వహించారు శ్రీ స్వామివారికి పట్టు ఎతాంబరాలు ధరింప జేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో పరిమళ భరితమైన పుష్పమాలలతో అలంకరించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని అర్చక స్వాములు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగగా తిలకించారు



# పేదలకు ఉచిత వస్త్రదానం అభినందనీయం

**మునగాల, మేజర్ న్యూస్:**
మునగాల మండలం పరిధిలోని నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరుపేద కుటుంబాల అనాధలు, వృద్ధులు, వికలాంగులు, పేద ప్రజలకు వస్త్రదానం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు కోదండరామ స్వామి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి సత్య నారాయణ అధ్యక్షత వహవహించగా,బతుకమ్మ సినిమా హీరో విజయభాస్కర్ రెడ్డి, ఆ నలుగురు విగ్నేష్, బ్రహ్మచారులు మూవీల నటులు భగవాన్ , సూర్యా పేట జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ వేమూరి సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా, మానవ సేవే మాధవసేవ అని, ఎలాంటి స్వార్థం చూసుకోకుండా నిరుపేద ప్రజలకు, అనాధలకు, వృద్ధులకు, రోగులకు అనగారిన వర్గాలకు సేవ చేయడం ప్రశంస నీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి వ్యక్తులు చరిత్రలో సజీవంగా నిలబడిపోతారని అన్నారు. వక్తగా పాల్గొన్న తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలను,అభాగ్యులను, అనాధలను,నిరాదరణకు గురైనవారిని, శారీరక రుగ్మత



లకు గురైన వారిని గుర్తించి, వారికి అండగా నిలబడుతూ,కోదండరామ సేవా సమితి ఆధ్వర్యంలో సేవలు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రొడ్యూసర్ వి . మురళీధర్ రాపోలు శ్రీనివాస్ పొలి శెట్టి నరసింహారావు . వెంకటేశ్వర్లు. జల్లా జనార్ధన్ రావు. బారి లక్షుమయ్య. గుండు లక్ష్మీనారాయణ అల్లి చిన్న రామయ్య. బొమ్మ చిన్న వెంకన్న. చెర్వుపల్లి శ్రీనివాస్. కనకయ్య. బొబ్బిలి రాజా కిన్నెర వెంకటేష్ రేపూరి బాబు. వెంకయ్య. గోపి నరేష్ సతీష్, ఓరుగంటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



మండల పరిధి పంతంగి గ్రామ శివాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ స్వామి వారికి పంచామృతా అభిషేకలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోలుత స్వామి వారికీ పం చామృతాల అభిషేకంచేసి, అనంతరంకార్తీక దీపం వెలిగించారు. ఆయన మాట్లాడుతు కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలను పూజించడమే అన్నారు.కార్తీక పౌర్ణమి అం దరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## మహా కవి దాశరథి వర్ధంతి

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



నా తెలంగాణ కోటి రతనాల వీణ...అని నినదించిన మహా విప్లవ కవి.. దాశరథి క్రిష్ణమాచార్య అని మండల బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ కల్పించిన కవి దాశరథి. నిజాం ప్రభువున ఎదురిస్తూ రచనలు చేసిన కవి. తన కలం తో.గళం తోస్వరాష్ట్రసాధన సాధన కోసం ప్రజల్లో రేకేతించి పోరాటానికి సిద్ధం చేసిన మహనీయుడు దాశరథి అని కొనియాడారు. వర్ధంతి సందర్భంగా బండారామారంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కొల్లూరి మహేందర్. కోరుకొప్పుల వెంకన్న. పొదిల అంజయ్య. జటంగి బక్కయ్య. చల్ల సోమన్న. కొల్లూరి లింగయ్య పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

**పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః**



నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అన్నారం బ్రిడ్జి గ్రామంలో బుధవారం శంకుస్థాపన కార్యక్రమము జరిగినది ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు ఉపేందర్ మాట్లాడుతూ అన్నారం బ్రిడ్జి గ్రామపంచాయతీ నూతనముగా ఏర్పాటు కావడంతో గ్రామపంచాయతీ భవనం మంజూరు కొరకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కొప్పుల వేనారెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ తూముల సురేష్ రావు సహకరించారని నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 22 లక్షల రూపాయలు మంజూరు చేయించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు నకిరే కంటి వెంకన్న కేకే, మరియు గ్రామ ప్రజలు నక్క శంకర్, బుగ్గారపు వెంకటేశ్వరరావు, బంటు రాజు ,పొడపంగి చిరంజీవి, ఎలక గురవయ్య, పర్వతం గంగయ్య, మీసాల సైదులు, పంచాయితీ కార్యదర్శి గీతా రాణి, పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజ స్థాపన కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు..

**నూతనకల్,మేజర్ న్యూస్ః**



గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారినపడి తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాన్నిస్తూ, వారిలో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్నాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్.సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న ప్రభాకర్ బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ లో గల యువ రైతులకు గంజాయి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, అలాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ,చేతిలో ఫ్లెక్సీ,మైక్ పట్టుకుని విచిత్ర వేషాధారణలో ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రభాకర్ తనకు గల సెలవు దినాలలో జాతరలు,ఉత్సవాలు వారపు సంతలు,రద్దీగా ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలు,మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త జన చైతన్య యాత్ర చేస్తూ యువకులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.. స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఐకెపి సెంటర్ నిర్వాహకులు,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివుడికి ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కెట్ పల్లి శివాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా శివుడికి పంచామృతాలతో అభిషేకలు అర్చనలు. సప్తహారతులతో పరమేశ్వరునికి ఘనంగా అభిషేకలు నిర్వభించటం జరిగింది. ఇట్టి కార్యక్రమనికి మహిళలు భక్తులు ధర్మకర్తలు శివాలయంలో దీపాలు వెలిగించారుమహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ. అర్చకులు నిడి గొండ భగవాన్ శర్మ కళ్యాణి. తదితరులు పాల్గొన్నారు,

## కార్మికులపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**నడిగూడెం మేజర్ న్యూస్ :**



నడిగూడెం గ్రామ పంచాయతీ కార్మికులపై దాడి అప్రాజస్వామికని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. మంగళ వారం గ్రామ పంచాయతీ ఆవరణలో పెంపుడు కుక్క మరణించిన విషయం తెలుసుకొని పెంపుడు కుక్కయజమాని, బంధువులు కార్మికులపై దాడి చేసిన విషయం తెలుసుసుకొని బుధవారం నడిగూడెం మండల కేంద్రానికి జిల్లా సిఐటియు బృందంతో విచ్చేసి దాడి పూర్వ పరాలను కార్మికుల ద్వారా తెలుసుకొని దాడికి గురైన కార్మికులు చిమట నాగరాజు సుభాని,దున్న భూమేష్,వెంకటమ్మ, ఉపేంద్ర లను పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు.దాడి చేసిన వారిని శిక్షించాలని, భవిష్యత్తులో పంచాయతీ కార్మికులపై దాడులు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవాలని స్థానిక యస్ఐని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న,మధుసూదన్, అన్వర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనకళ్యాణ్ దివాస్‌ను విజయవంతం చేయాలి

**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**



బీఎస్పీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన జనకళ్యాణ్ దివాస్ ను విజయవంతం చేయాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ పిలుపు నిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో బుధవారం ఆయనవిలేకరులతో మాటాడారు. ప్రస్తుతం రాజ్యాంగం ఉనికి ప్రమాదంలో పడే అవ కాశం ఉందని, బహుజనులు మేల్కొని మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. రాజ్యాంగ రక్షణే ధ్యేయంగా బిఎస్పీ పార్టీ పోరా డుతుందన్నారు. బీఎస్పీ పార్టీ బలోపేతం కావడం, ఆర్థికంగా పుంజుకోవడమే లక్ష్యంగా జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి విరాళాల సేకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు బీఎస్పీ పార్టీ బలోపేతానికి విరాళాలు అందజేయాలని కోరారు.

# కుమ్మరి వృత్తిదారుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశం డిమాండ్

**ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో కుమ్మరి సంఘం మహాసభ ఘనంగా జరిగింది.ఈ సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు నడికూడి జయంతి రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో జరిగింది.ఈ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్,కోశాధికారి తాడూరు ఆంజనేయులు మార్గదర్శకత్వం వహించారు.జిల్లా సలహాదారుడు పోరండ్ల లింగయ్య ఆధ్వర్యంలోజిల్లా స్థాయిలో గ్రామ,మండల కమిటీల ఏర్పాట్లు పూర్తిచేయడంతో పాటు జిల్లా కార్యవర్గ నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని 23 గ్రామాల నుంచి కుమ్మరి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న కుమ్మరి వృత్తిదారులు ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం పొందేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎకరాల భూమిని కేటాయించి,మట్టి పాత్రల తయారీకి అవసరమైన ఆధునిక పరికరాలు,సాంకేతిక సహాయం,శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.అలాగే 50 సంవత్సరాలు దాటిన కుమ్మరి వృత్తిదారులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 లక్షల కుమ్మరి జనాభాకు నామినేటెడ్ పోస్టులు,



రాజకీయ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి వెంకటేశం,ఉపాధ్యక్షులు గంగాధర పం ˇమేశ్వర్,దేవరుప్పల మల్లేష్,కార్యదర్శి ఎనగందుల నాగరాజు,సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు,లీగల్ సెల్ ఇన్‌చార్జ్ తాడూరి బాల మల్లయ్య ,జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు గంగదారి శ్రావణ్ కుమార్,రాజకీయ విభాగం మారుపాక బిక్షపతి,తుర్కపల్లి అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య,ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్,ఆయుర్వేదిక్ వైద్యుడు ఆరూరి బాలనరసయ్య మరియు 23 గ్రామాల కుమ్మరి సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాణాల సత్యనారాయణ రెడ్డికి పరామర్శ

**నూతనకల్,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాణాల సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్,చూడి లింగారెడ్డి, బిక్కి బుచ్చయ్య గౌడ్,పులుసు లింగమల్లయ్య,రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగం ్,బత్తుల విజయ్,ఉప్పుల వీరు యాదవ్, చిరంజీవి,యాదగిరి,వెంకన్న, లింగయ్య,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో జైవీర్ రెడ్డి

**హాలియా, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడ డివిజన్ బూత్ నెంబర్లు 269,270,271,272 పర్యటించి మీ బస్తి వాస్తవ్యుడు నవీన్ కుమార్ యాదవ్ ని అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన అనునిత్యం మీ వెంటనే ఉండి మీ బస్తి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాడని అభ్యర్థించిన డివిజన్ ఇంచార్జ్ నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. ద

## నార్కట్ పల్లి శివారులో వృద్ధుడి మృతదేహం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**

నార్కట్ పల్లి శివారులో నీటి గుంటలో కూలిపోయిన స్థితిలో వృద్ధుడు మృతదేహం బుధవారం లభ్యం అయింది. నార్కట్ పల్లి మండలం షాపెల్లి గ్రామానికి చెందిన జాల మల్లయ్య యాదవ్ నార్కట్ పల్లిలో గొర్రెల కాపరిగా నివసిస్తున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణం ఇంకా తెలియవలసి ఉంది.

## ఘనంగా వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు

**కోదాడ, మేజర్ న్యూస్:**



కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో అనంతగిరి లోని రామాలయంలో వేనేపల్లి అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా రామాలయంలో స్వామివారికి వేనేపల్లి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువా, పూల బొకే, గజమాలలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, కీసర సంతోష్ రెడ్డి, వేనేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని దగ్ధం చేసిన గుర్తుతెలియని దుండగులు

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



అర్ధరాత్రి స్కూటీని గుర్తుతెలియని దుండగులు దగ్ధం చేసిన సంఘటన బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూలూరు గ్రామ నివాసి అయిన దుర్గం మౌనిక తన యొక్క స్కూటీని తన ఇంటి గేట్ ముందర పార్క్ చేసి రాత్రి పడుకొని, తెల్లవారు జామున నిద్ర లేచి చూసే సరికి స్కూటీ పూర్తిగా దగ్ధమైంది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి హాజరై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శివాలయాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



శివనామ స్మరణతో మారి మ్రోగుతున్న దేవాలయాలు. కార్తీక మాసము కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలలో తెల్లవారుజామున 4 నుంచే భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయి సన్నిధిలో కార్తీకమాసం సందర్భంగా ఉదయం భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు ,అభిషేకాల అనంతరము మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. సాయంత్రం కోటి వత్తులతో కోటి దీపోత్సవం నిర్వహించారు.

## గిరిజన తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**బీబీనగర్,మేజర్ న్యూస్:**



మారుమూల పల్లెలు, గిరిజన తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడవత్ రాజేందర్ నాయక్ అన్నారు.మండలంలోని రామనుగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కోక్యతండ వెళ్లే రోడ్డు భువనగిరి శాసనసభ సభ్యులు కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధులు విడుదల చేసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో గిరిజనుల కోరిక మేరకు హెచ్ఎండిఏ ద్వారా నిధుల మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో గోపి నాయక్,మోహన్ నాయక్,రాజు నాయక్, సుధీర్ నాయక్,శంకర్ నాయక్,పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జల దీపోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో జల దీపోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల దీపోత్సవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ తడక లతా వెంకటేశం హాజరై ప్రారంభించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ అధ్యక్షుడు అంకం వినోద్ కుమార్,భజన మండలి అధ్యక్షుడు అంకం గోవర్ధన్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,అంకం పాండు, మోటే మహేష్,భజన మండలి ఉపాధ్యక్షుడు జోగు ఉమా మహేష్, ప్రధాన కార్యదర్శి పాపని నారాయణ, బోడ మధు, అంకం బాలాజీ, వేముల నాగరాజు ,పెండెం సుబ్రహ్మణ్యం, పాపని చక్రపాణి ,ముమ్మిడి లింగాచారి, పాపని ముత్యాలు ,ఎలగందుల శ్రీనివాస్ బత్తుల మహేష్ , గోశిక కార్తీక్ మరియు దేవాలయ ధర్మకర్తల మండలి తదితరులు పాల్గొన్నారు.